చెలియా నే ఇన్నాళ్ళు నా ప్రేమే చూశానన్న నీలో ఇపుడీ తొలి కన్నీళ్లు ఎన్నాళ్ళు దాచాలింక నాలో

కొంచెం సుఖం.. కొంచెం దు:ఖం.. ఓ.. పంచేందుకే ప్రేమున్నదా

చెలియా నే ఇన్నాళ్ళు నా ప్రేమే చూశానన్న నీలో ఇపుడీ తొలి కన్నీళ్లు ఎన్నాళ్ళు దాచాలింక నాలో

పరుగుకు రూపం నువ్వేనే పొరబడి స్నేహం చేశానే మరువను మాత్రం మరిచానే

నిప్పని తెలిసి నిలువెల్లా చొరవగ నిన్నే తాకానే మంటలో హాయిగా రగిలానే

ఈ మనిషిని చంపే విషమైనా కొంతసేపయ్యాకే ప్రాణం తీస్తుందే

ఈ ప్రేమ మాత్రం చిటికలో చంపుతుందే ఇంతకైనా వింత ఎక్కడైనా ఉందా

చెలియా నే ఇన్నాళ్ళు నా ప్రేమే చూశానన్న నీలో ఇపుడీ తొలి కన్నీళ్లు ఎన్నాళ్ళు దాచాలింక నాలో

నీ కలకంటూ లేస్తానే నీ మాటొకటే వింటానే నీతో నీడై వస్తానే

నువ్విక దూరం అయ్యాక మిగిలిన బతుకేం చెయ్యాలే ఒంటరి వాన్నై పోయానే

నీ పెదవులు తెలిపే చిరుమాటే నా బతుకును నడిపే ఓ బాటే

నీ మౌనం వదిలెయ్ ఈ పూటే ప్రేమంటేనే బాధా తీరే దారే లేదా ॥ చెలియా ॥



www.telugulyrics.org